స్వామివారి నిత్య కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మట్టపల్లి నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, జూన్ 16 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నృసింహుడి నిత్య కల్యాణాన్ని అర్చకులు ఆది వారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామి వారికి పంచామృతాలతో అభి షేకం చేసి పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి కల్యాణం నిర్వహిం చారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ అను వంశిక ధర్మకర్త మట్టపల్లిరావు, విజయ్‌కు మార్, ఈఓ నవీన్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రంగారెడ్డి

సొంతంగా అధికారంలోకి రాని బీజేపీ

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి

గరిడేపల్లి, జూన్ 16 : దేశ ప్రజల్లో మతత త్వాన్ని రెచ్చగొడుతూ 400 సీట్లు సాధిస్తా మని గొప్పలు పోయిన బీజేపీ సొంతంగా కేంద్రంలో అధికారంలోకి రాలేకపోయిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. టీడీపీ, ఆర్జేడీతో పొత్తుపెట్టుకుని అధికారం లోకి వచ్చిందని చెప్పారు. అలాగే రాష్ట్రం లోనూ అధికార మార్పిడి జరిగిందని తెలి పారు. మండలంలోని ఎల్‌బీనగర్ గ్రామంలో గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకవీడు మండలాలకు చెందిన పార్టీ సభ్యులకు చేప ట్టిన శిక్షణా తరగతుల్లో ఆదివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజ కీయ శిక్షణ తరగతుల ద్వారా ప్రతి కార్యకర్త తమ కర్తవ్యాలను నెరవేర్చేందుకు సంసిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. అధికారంలో లేకున్నా ప్రజల పక్షాన నిరంతరం పోరా టాలు చేసేది సీపీఎం అని పేర్కొన్నారు. కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలి శెట్టి యాదగిరిరావు, మండల కార్యదర్శులు యాకూబ్, అనంతప్రకాశ్, నగేశ్, పల్లె వెంక ట్‌రెడ్డి, వట్టెపు సైదులు, సిరికొండ శ్రీను, వర లక్ష్మి, సుశీల, సోమయ్య, వెంకటేశ్వర్‌రావు, వెంకటయ్య, మల్లేశ్, భిక్షం, ధనమూర్తి పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు

బొడ్రాయిబజార్, జూన్ 16 : కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యా హక్కు చట్టాన్ని పక డ్బందీగా అమలు చేయాలని ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబుమాదిగ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటో రియంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పల్లేటి లక్ష్మణ్‌మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం సీట్లను నిరుపేదలకు కేటాయించాల న్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొ చ్చిన నూతన విద్యా చట్టం విద్యను నిర్వీర్యం చేసేలా ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 19న హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జరిగే రాష్ట్ర సమావేశాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శి రావూరి విజయ్ భాస్కర్, రాష్ట్ర కార్య దర్శి బానాల అబ్రహం, తుంగతుర్తి నియోజ కవర్గ ఇన్‌చార్జి రాపోలు మహేశ్, చెరుకుపల్లి సుధాకర్, రజనికుమార్, మధు, సైదులు, జాను, నర్సయ్య పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు

భూ రక్షణకు మొక్కలు నాటుదాం

● గ్రీన్ క్లబ్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్

బొడ్రాయిబజార్, జూన్ 16 : భూమాత రక్షణకు, ముందు తరాల భవిష్యత్‌కు వీలైన అన్ని ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటుదామని గ్రీన్ క్లబ్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ అన్నారు. గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆది వారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం ఎదురు సందు నుంచి కుడకుడ వరకు మొక్కలు నాటి మాట్లాడారు. భూతాపం తగ్గుదలకు మొక్కల పెంపకం ఎంతగానో ఉపయోగపడుతుంద న్నారు. ఈ సంవత్సరం మనం చూసిన విప రీతమైన ఎండలు మొక్కల పెంపకం ప్రాము ఖ్యతను తెలియజెప్పిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సభ్యులు డీఎస్వీ శర్మ, కక్కి రేణి శ్రీనివాస్, పగిళ్ల గన్నారెడ్డి, నూక రవి, ముప్పారపు నాగేశ్వర్‌రావు, వనమాల వెంక టేశ్వర్లు, చీకూరి సాయికృష్ణ, దేవరశెట్టి నాగ రాజు, దారం శ్రీనివాస్, కొక్కుల సంపత్, అనంతుల సువర్ణలక్ష్మి, సోమ హేమమాలిని, రజని, రేణుక, తల్లాడ రామచంద్రయ్య పాల్గొన్నారు.

సంతోషిమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా సంతోషిమాత బ్రహ్మోత్సవాలు

బొడ్రాయిబజార్, జూన్ 16 : జిల్లా కేంద్రంలో సంతోషిమాత దేవాలయాన్ని ప్రతిష్ఠించి 28 సంవత్సరాలు పూర్తైన సంద ర్భంగా ఆదివారం అమ్మవారి బ్రహ్మోత్సవా లను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా దేవాలయ ప్రధాన అర్చకుడు ఇరు వంటి శిరామకృష్ణశర్మ దేవతామూర్తులకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. మహిళలచే సామూహిక కుంకుమార్చనలు, మల్లెల పూజ, గాజుల పూజ, పసుపుకొమ్ముల పూజలు నిర్వహించారు. సంతోషిమాత అమ్మవారికి త్రిభువన మహా సామ్రాజ్య పట్టా భిషేకం నిర్వహించి బ్రహ్మోత్సవాలను పరిస మాప్తి చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంక టేశంగుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశా ధికారి పాలవరపు రామమూర్తి, కమిటీ సభ్యులు, దేవాలయ మేనేజర్ బచ్చు పురు షోత్తం పాల్గొన్నారు.

కళాకారులకు అండగా ఉంటా

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

సుధాకర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నాగారం, జూన్ 16 : కళాకారులకు అండగా ఉంటానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం నాగారం మండల కేంద్రంలో కళాకారుడు డప్పు సుధాకర్ సంతాప సభలో ఆయన మాట్లాడారు. సమాజంలో కళాకారుల సేవలు మరువలేనివన్నారు. కళాకారుల కుటుంబాలు ఆపదలో ఉంటే రూ.లక్ష ఆర్థిక సాయం అంది స్తానన్నారు. ఈ సందర్భంగా కళాకారుల జీవి తాలను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గుర య్యారు. అనంతరం దచ్చన్న దారిలో పాట పాడి కళాకారులపై తన అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా సుధాకర్ కుటుం బానికి రూ. 50 వేల ఆర్థిక సాయం అందజే శారు. అనంతరం సుధాకర్ పాటల సీడీని ఆవి ష్కరించారు. అలాగే వనగండ్ల సైదులు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తొడుసు లింగయ్య, వెంకట భిక్షం, దశరథ, కళాకారుల రాష్ట్ర నాయకురాలు వేముల పుష్ప, తెలంగాణ ప్రజాయుద్ధ నౌక ఏపూరి సోమన్న, గిద్దె రామనర్సయ్య, నేర్నాల కిశోర్, మద్దెల సందీప్, మందుల విజయ, కూరం లింగయ్య, గడ్డం ఉదయ్, వేణు, నాగరాజు, మల్లిక, అనుదీప్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యుదాఘతంతో వ్యక్తి మృతి

నాగేశ్వర్‌రావు

నేరేడుచర్ల, జూన్ 16 : రైతు పొలంలో విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగలడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని కల్లూరు గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ రవీందర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. గరిడేపల్లి మండలం తాళ్ల మల్కా పురం గ్రామానికి చెందిన మండవ నాగేశ్వర్ రావు (40) అదే మండలం గడ్డిపల్లి సబ్‌స్టేష న్‌లో విద్యుత్ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. నేరేడుచర్ల పట్టణంలో నివాసం ఉంటు న్నాడు. ఆదివారం తన అత్తగారి గ్రామమైన కల్లూరులో తెలిసిన రైతు పొలంలో ప్రైవేట్‌గా పని చేసేందుకు ముగ్గురు వ్యక్తులతో కలిసి వెళ్లాడు. పొలంలో ఉన్న విద్యుత్ స్తంభాల పాత లైన్లను బిగిస్తున్న సమ యంలో పైనుంచి వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్‌కు నాగే శ్వర్‌రావు చేతిలోని వైరు తగులడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నాగేశ్వర్‌రావు భార్య సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. నాగేశ్వర్‌రావుకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నర్సిరెడ్డి మృతి తీరని లోటు

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణానాయక్

గరిడేపల్లి, జూన్ 16 : మండలంలోని కొత్తగూడెం గ్రామ తొలి సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు కడియం వెంకట్‌రెడ్డి తండ్రి నర్సిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని పార్టీ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. నర్సిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఆయన భౌతికకా యాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాభి వృద్ధికి నర్సిరెడ్డి చేసిన కృషి మరువలేద న్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ శంభిరెడ్డి పాల్గొన్నారు.

కారు ఢీకొని మహిళ మృతి

చివ్వెంల, జూన్ 16 : రోడ్డు ప్రమాదంలో భార్యకు మృతిచెం దగా భర్తకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని ఉండ్రుగొండ శివారులో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి 65పై ఆదివారం జరిగింది. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని కాకినాడ జిల్లా కరప మండలం ఆరుట్లకట్ట గ్రామానికి చెందిన రాయుడు అనంతలక్ష్మి (43), వెంకటరమణ దంపతులు హైదరాబాద్‌లో ఉంటున్నారు. చివ్వెంల మండలం ఉండ్రుగొండ శివారులో గల హోటల్ లోగి లిలో పని చేస్తున్న తమ కుమారుడు హరీశ్ వద్దకు హైదరాబాద్ నుంచి బైక్‌పై బయల్దేరారు. ఈ క్రమంలో ఉండ్రుగొండ శివా రులో యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి విజయ వాడ వెళ్తున్న కారు అతి వేగంగా వచ్చి వెనుక నుంచి వారు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అనంతలక్ష్మి తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది. భర్త వెంకటర మణ తీవ్రంగా గాయపడడంతో 108 వాహనంలో సూర్యాపేట జనరల్ ఆస్పత్రికి తరలించారు. కుమారుడు హరీశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

బైక్ పైనుంచి పడి వ్యక్తి మృతి

మఠంపల్లి, జూన్ 16 : ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించ బోయి బైక్ పైనుంచి కిందపడి వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటనల మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మోదుడు కృష్ణారెడ్డి (67) వ్యవసాయ పనులపై అంజలీపురం రోడ్డులో ఉన్న పొలం వద్దకు వెళ్తున్న క్రమంలో బైక్ అదుపు తప్పి కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స కోసం హుజూర్ నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు వెల్లడించారు. కృష్ణారెడ్డికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

బర్రెను ఢీకొని మరొక వ్యక్తి..

మేళ్లచెర్వు, జూన్ 16 : బర్రెను ఢీకొని బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందగా, మరో ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని రేవూరు శివారులో ఆదివారం రాత్రి జరి గింది. ఎస్ఐ పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమబెంగా ల్‌కు చెందిన అబీర్ మాండల్ అనే వ్యక్తి స్థానిక మై హోం సిమెంట్స్ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఆదివారం తన ఇద్దరు మిత్రులతో కలిసి పల్సర్ బైక్‌పై జగ్గయ్యపేటకు వెళ్లి తిరిగి వస్తు న్నాడు. ఈ క్రమంలో రేవూరు శివారులో చీకట్లో రోడ్డుకు అడ్డుగా వచ్చిన బర్రెను ఢీకొనడంతో కింద పడ్డారు. దాంతో బైక్ వెనుకాల కూర్చున్న అబీర్ మాండల్ తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందగా మిగతా ఇద్దరికి స్వల్పంగా గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి మృతదేహాన్ని హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్ప త్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాడుతున్న నలుగురి అరెస్ట్

చింతలపాలెం, మే, 16 : మండలంలోని నక్కగూడెం గ్రామ శివారులో ఆదివారం పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్ట్ చేసి నట్లు ఎస్ఐ సైదిరెడ్డి తెలిపారు. నక్కగూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం రావడంతో పోలీస్ సిబ్బం దితో రైడ్ చేయగా ఆరుగురు వ్యక్తుల్లో నలుగురు పట్టుబడగా మరో ఇద్దరు పరారైనట్లు వెల్లడించారు. సంఘటనా స్థలం నుంచి రూ.2 వేల నగదు, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

దేశ్‌ముఖిలో వైద్య శిబిరం

భూదాన్‌పోచంపల్లి, జూన్ 16 : మండలంలోని దేశ్‌ముఖిలో కలర్స్ చిల్డ్రన్ హాస్పిటల్ హయత్‌నగర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 110 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దుర్గం స్వప్నానరేశ్, ఎంపీటీసీ చిల్లర జంగయ్యాయాదవ్, డాక్టర్ ఎస్ఏ స్‌కే వాసు, డాక్టర్ నరేశ్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

ఆలేరు రూరల్, జూన్16 : దళిత హక్కుల పోరాట సమితి రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాన్ని ఆదివారం ఆలేరులో సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యుడు చెక్క వెంకటేశ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 18,19,20 తేదీల్లో యాదగిరిగుట్టలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీసీ కులగణన చేపట్టాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు శంకర్‌యాదవ్

నూతనకల్, జూన్ 16 : బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు కాస శంకర్‌యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నా బీసీ కులగణన చేపట్టడం లేద న్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పి స్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి నేటికి వాటి విషయంలో మాట్లాడడం లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేస్తుడ డంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. వెంటనే బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నాయకులు ఏడుకొండలు, రాఘవేంద్ర, రాజేశ్, లింగస్వామి, జానకి రాములు, హనుమంతు పాల్గొన్నారు.

ఇండ్ల మధ్యే పెంట దిబ్బలు

● తొలగించాలని మాచనపల్లి గ్రామస్తుల విన్నపం

ప్రధాన వీధిలోని ఇండ్ల మధ్యన ఉన్న పెంట దిబ్బలు

నూతనకల్, జూన్ 16 : మండ లంలోని మాచన పల్లి గ్రామంలో గల ప్రధాన వీధుల వెంట ఉన్న పెంటది బ్బలను తొలగించా లని గ్రామస్తులు పలువురు కోరారు. ఇండ్ల మధ్యన పెంట దిబ్బలు ఉండడంతో దుర్వాసన వెదజల్లుతున్న దని, వర్షాలు పడితే పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందన్నారు. యజ మానులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌తో పెంటదిబ్బలను నర్సరీకి తర లించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థుల ఎంపిక

మేళ్లచెర్వు, జూన్ 16 : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌నకు మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తర గతి విద్యార్థులు నాగతేజశ్రీ, రామ్‌చరణ్ ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం పిన్నెల్లి మధు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇరువురి విద్యార్థులు ఇంటర్మీడియట్ వరకు నాలుగేండ్ల పాటు ప్రతి ఏడాది రూ.12 వేల స్కాలర్‌షిప్ అందుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.

నాగారం : పాఠశాలలో సమావేశమైన పూర్వ విద్యార్థులు

గరిడేపల్లి : కీతవారిగూడెంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గరిడేపల్లి, జూన్ 16 : మండలంలోని కీత వారిగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవ త్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యా ర్థులు ఆదివారం జడ్పీహెచ్ఎస్ ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను పూలమాలలు, శాలువా లతో ఘనంగా సన్మానించారు. కార్యక్ర మంలో పూర్వ విద్యార్థులు గన్నా వెంకటే శ్వర్లు, సుందరి నర్సింహారావు, హరీశ్, శోభ న్‌బాబు, కవిత, సరిత పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలోని జడ్పీహె చ్ఎస్ 1991-92 బ్యాచ్ పదో తరగతి విద్యా ర్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిం చారు. నాటి తమ గురువులను శాలువాలతో సత్కరించారు. ఉపాధ్యాయులు సుదర్శన్, రామలింగం, నారాయణ పాల్గొన్నారు.

రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డికి ఆశీర్వచనం అందజేసిన వేణుగోపాలాచార్యులు

టూరిజం చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డికి ఆశీర్వచనం

బొడ్రాయిబజార్, జూన్ 16 : అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర టూరిజం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డిని జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రధాన అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగో పాలాచార్యులు ఆదివారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఇటీవల అమెరికా వెళ్లిన వారి రువురు అమెరికాలోని డెట్రాయిన్ నగరంలో కలిశారు.

ఈ సందర్భంగా పటేల్ రమేశ్‌రెడ్డి లావణ్య దంపతులకు ఆయన ఆశీర్వచనం అందించారు.

నేరేడుచర్లలో దొంగల హల్‌చల్

● 6 తులాల బంగారం, 50 వేల నగదు చోరీ

ఇంట్లోని బీరువాలు పగులగొట్టి వస్తువులను చిందరవందరగా వేసిన దొంగలు

నేరేడుచర్ల, జూన్ 16 : తాళం వేసిన ఇంట్లో దొంగలు పడి సుమారు రూ.9 లక్షల విలువైన బంగారు, వెండి అభరణాలు, నగదు అపహరించుకుపోయారు. ఈ ఘటన నేరేడుచర్ల పట్టణంలో ఆది వారం వెలుగుచూసింది. పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి గుడి సమీపంలో నివాసం ఉంటున్న బుర్రి అప్పయ్య మఠం పల్లి మండలంలో జూనియర్ అసి స్టెంట్‌గా పని చేస్తున్నాడు. అతడి తమ్ముడు బుర్రి వీరన్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా వర్క్ ఫ్రం హోం విధులు నిర్వ హిస్తున్నాడు. వీరు ఇరువురు ఈ నెల 12న ఇంటికి తాళం వేసి వారి వారి అత్తగారి ఇండ్లకు వెళ్లారు. ఆదివారం బుర్రి అప్పయ్య ఇంటికి తిరిగి వచ్చి చూడగా తాళం పగుల గొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా రెండు బెడ్‌రూంలోని బీరువాలు పగులగొట్టి వస్తువులు చిందరవందరంగా పడి ఉన్నాయి. గమనించగా అన్నదమ్ములకు చెందిన సుమారు 3 తులాల బంగారు చైన్లు రెండు, 2 తులాల బంగారు చైన్లు రెండు, తులం బంగారు మాటీలు, అరకిలో వెండి పూజా సామాగ్రితో పాటు రూ.50 వేల నగదు అప హరణకు గురైనట్లు గుర్తించాడు. అలాగే హాల్ లోని టీవీని సైతం ఎత్తుకెళ్లిపోయారు. దాంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ రవీందర్‌నాయక్ కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్ సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించింది.

ఆశ్రమం కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

● పోలీసులకు రామానంద ట్రస్ట్ సభ్యుల ఫిర్యాదు

కూల్చిన ఆశ్రమంను పరిశీలిస్తున్న బజరంగ్‌దళ్, విశ్వహిందు నాయకులు, ట్రస్ట్ సభ్యులు

సూర్యాపేట రూరల్, జూన్ 16 : ఎండ్లపల్లి గ్రామ సమీపంలో 1982లో స్థాపించిన శ్రీ రామానంద ఆశ్రమాన్ని గ్రామానికి చెందిన గుండా అనంతలక్ష్మి ప్రోద్బలంతో పంతంగి కృష్ణయ్య, పంతంగి మల్సూర్, పంతంగి సాయికుమార్, ఉయ్యాల ఆదినారా యణ ఆశ్రమం ఉన్న భూమి తమదేనంటూ శనివారం అర్ధరాత్రి జేసీబీలతో కూల్చివేశా రని ఆశ్రమం ట్రస్ట్ అధ్యక్షుడు ఉయ్యాల లచ్చయ్య తెలిపారు. ఆదివారం బజరంగ్‌దళ్, విశ్వహిందు పరిషత్ నాయకులు, ఆశ్రమం ట్రస్ట్ సభ్యులు కూల్చిన ఆశ్రమాన్ని పరిశీ లించి మాట్లాడారు. ఆశ్రమాన్ని కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ట్రస్ట్ సభ్యులు ఫిర్యాదు చేశారు. కార్యక్ర మంలో ఆశ్రమం ట్రస్ట్ ఉపాధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు కుంట్ల భిక్షంరెడ్డి, బజరంగ్‌దళ్ స్టేట్ కో కన్వీనర్ కన్నెబోయిన వెంకట్, విశ్వహిందు పరిషత్ నాయకులు సుధాకర్, విజయ్‌కృష్ణ పాల్గొన్నారు.

క్రీడాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

● ఎడమ కాల్వ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణరెడ్డి


దాతను సన్మానిస్తున్న లక్ష్మీనారాయణరెడ్డి

కోదాడ రూరల్, జూన్ 16 : క్రీడల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహ కారం అభినందనీయ మని ఎడమ కాల్వ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 60 రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ ఉచిత వాలీ బాల్ కోచింగ్ క్యాంప్ ముగింపు సమావే శంలో ఆయన మాట్లాడారు. అనంతరం క్యాంపు నిర్వహణకు సహకరించిన దాతలను పూలమాలలు, శాలువలతో ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, ఎస్‌కే ఆదాం, విష్ణువర్ధన్‌రావు, మంద శ్రీను, సూర్యనారాయణరాజు, కౌన్సి లర్లు నిరంజన్‌రెడ్డి, ఖాజాభాయ్, తమ్మిశెట్టి శ్రీనివాసు, వ్యాయమ ఉపాధ్యాయులు కొండల్, రంగారావు, రవి, గట్ల నరసింహా రావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బక్రీద్ ఏర్పాట్ల పరిశీలన

హుజూర్‌నగర్‌లో ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న మైనార్టీ నాయకులు

హుజూర్‌నగర్, జూన్ 16 : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని హుజూర్‌నగర్‌లోని ఈద్గా వద్ద ఏర్పాట్లను మైనార్టీ నాయకులు ఆదివారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా నాయ కులు షేక్ సైదా, మన్సూర్ అలీ మాట్లాడుతూ.. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు వచ్చే ముస్లింల కోసం షామియానాలు ఏర్పాటు చేయడం, తాగునీరు అందుబా టులో ఉంచడం, పార్కింగ్ ఏర్పాట్లును పరి శీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ జానిపాషా, మొయిన్, సమీర్, యాసిన్ పాల్గొన్నారు.

రఘునాథపాలెం పారిశుధ్య కార్మికుల నూతన కమిటీ

సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ రన్‌మియా

మఠంపల్లి, జూన్ 16 : మండలం లోని రఘునాథపాలెం గ్రామ పంచా యతీ పారిశుధ్య కార్మికుల నూతన కమి టీని ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా సయ్యద్ హమీద్, కార్యదర్శిగా నాగుల్‌మీరా ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సయ్యద్ రన్ మియా మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను చెల్లించాలని అలాగే వారికి యూనిఫాం ఇవ్వాలన్నారు. కార్యక్ర మంలో సీఐటీయూ సీనియర్ నాయకుడు కోల గురువారెడ్డి, మండల కమిటీ సభ్యులు సయ్యద్ రహీం, సంతోషం పాల్గొన్నారు.